





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 252 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 18 మే 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## రేవంత్ రెడ్డిని కలిసిన అభిజిత్ బెనర్జీ.. ముఖ్యమంత్రి కీలక నిర్ణయం!

- తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన
- బోర్డులో చేరాలని బెనర్జీకి ఆహ్వానం, ఆయన అంగీకారం
- ఫ్యూచర్ సిటీలో కళలు, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని బెనర్జీ సూచన
- చేతివృత్తుల వారి కోసం ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయాలని సలహా



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రఖ్యాత ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వీరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా త్వరలోనే 'తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు'ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ బోర్డులో భాగస్వాములు కావాలని అభిజిత్ బెనర్జీని ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు అభిజిత్ బెనర్జీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రగతికి దోహదపడే పలు సూచనలను అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రికి అందించారు. ముఖ్యంగా, ఫ్యూచర్ సిటీ ప్రణాళికలో కళలు, చేతివృత్తులు, సృజనాత్మకతను అంతర్భాగం చేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా, సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీలుగా ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులను నిర్వహించాలని కూడా సూచించారు.

# చీలిక దిశగా బీఆర్ఎస్ ఎల్పీ!

## కేటీఆర్ ఫారిన్ వెళ్లగానే యాక్షన్

- హరీశ్, కవిత డమ్మీ అయ్యారు... బీఆర్ఎస్ చీలిపోతుంది
- బీఆర్ఎస్‌లో 'నాలుగు స్తంభాలాట' నడుస్తోందన్న బీజేపీ నేత ఏలేటి
- హరీశ్ రావు నేతృత్వంలో పార్టీ చీలిక దిశగా అడుగులు వేస్తోందని వ్యాఖ్య
- కేటీఆర్‌కు అన్నీ కట్టబెట్టడంపై కవిత తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్న ఏలేటి



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ లో తీవ్రమైన అంతర్గత విభేదాలు నడుస్తున్నా యని, ఇది పార్టీ చీలికకు దారితీయవచ్చని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలో బీఆర్ఎస్ చీలిపోయే దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన జోస్యం చెప్పారు. కేవలం పది మంది ఎమ్మెల్యేలు పార్టీని వీడితే బీఆర్ఎస్ శాసనసభాపక్షం చీలిపోవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంలోనే తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడి మధ్య తీవ్రమైన విభేదాలున్నాయని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల జరిగిన పార్టీ రజతోత్సవ సభలో కేటీఆర్‌కే పూర్తి ప్రాధాన్యత దక్కిందని, హరీశ్ రావు, కవితలకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని, వారిని డమ్మీలుగా మార్చేశారని విమర్శించారు. కేసీఆర్ కూడా అనారోగ్య కారణాలతో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదని, సభలోనూ ఆయన ఉత్సాహంగా కనిపించలేదని తెలిపారు. తన తర్వాత కేటీఆరేనని కేసీఆర్ పరోక్షంగా ప్రకటించారని, ప్రస్తుతం కేటీఆర్ డిఫాల్ట్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. కవిత తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, పార్టీలో ఆధిపత్య పోరు తారస్థాయికి చేరిందని మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, పూలే విగ్రహం ఏర్పాటు వంటి కవిత నిర్ణయాలకు పార్టీ నుంచి మద్దతు లభించలేదని గుర్తుచేశారు. పదవులు, ఆస్తులన్నీ కేటీఆర్‌కే కట్టబెడుతున్నారంటూ కవిత లేఖ ద్వారా తన అసమ్మతిని వ్యక్తం చేశారని, త్వరలోనే ఆ లేఖ బయటకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. తనను రాజకీయంగా అణచివేసేందుకు కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని కవిత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హరీశ్ రావు, కవితలు బీఆర్ఎస్‌ను చీల్చేందుకు తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లిన వెంటనే, ఈ నెలాఖరులోగా లేదా వచ్చే నెల మొదటి వారంలో బీఆర్ఎస్‌లో చీలిక రావచ్చని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ నాయకత్వంలో ఉంటే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే భావనతోనే హరీశ్ రావు, కవిత ఈ వ్యూహానికి పదునుపెట్టారని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం

వివరాలు 2లో..



## 2200 మంది అనాధ చిన్నారులకు హెల్త్ కార్డులు



**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లిదండ్రులు లేని పిల్లలంతా ప్రభుత్వ బిడ్డలేనని మంత్రి సీతక్క అన్నారు. తల్లిదండ్రులు లేని లోటును తీర్చి వాళ్ళు ఎదిగే విధంగా ప్రభుత్వం మానసిక ధైర్యా న్ని కల్పిస్తుందని స్పష్టం చేశారు. శిశువిహార్ సంరక్షణలో ఉన్న అనాధ చిన్నారులకు మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...వారికి హెల్త్ కార్డులు ఇవ్వడం ఒక విప్లవాత్మక నిర్ణయమన్నారు.

వివరాలు 2లో..

## నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

- జేమ్స్ కోమీ తన హత్యకు కుట్ర పన్నారని ట్రంప్ ఆరోపణ
- '86 47' కోడ్‌తో కోమీ ఇన్‌స్టా పోస్ట్... ఆ తర్వాత డిలీట్
- కోమీ ఒక "బ్యాడ్ కాప్" అని ట్రంప్ ఘాటు విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. తనను హత్య చేసేందుకు కోమీ కుట్ర పన్నారని, ఇందుకోసం కోడ్ భాషలో బెదిరింపులకు పాల్పడ్డారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జేమ్స్ కోమీ ఒక 'బ్యాడ్ కాప్' (చెడ్డ పోలీసు అధికారి) అని ట్రంప్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.


వివరాలు 2లో..



## మీకు అనవసరం.. దూరంగా ఉండండి

- ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణపై స్టార్మర్ అల్టిమేటంపై మాస్కో ఆగ్రహం
- కాల్పులు ఆపకపోతే పుతిన్ మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న స్టార్మర్
- స్టార్మర్ బెదిరింపులు బాధ్యతారహితమన్న రష్యా రాయబార కార్యాలయం
- శాంతి చర్చల్లో బ్రిటన్‌కు సంబంధం లేదని స్పష్టం చేసిన రష్యా
- గతంలో చర్చలను అడ్డుకున్నది లండనేనని మాస్కో ఆరోపణ

వివరాలు 2లో..



## నీట్ పరీక్ష ఫలితాలకు బ్రేక్.. స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

- నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలకు బ్రేక్
- మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే ఉత్తర్వులు
- మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ కూడా తాత్కాలిక నిలుపుదల
- పరీక్షా కేంద్రంలో కరెంట్ కోతపై విద్యార్థుల పిటిషన్
- జూన్ 2కు విచారణ వాయిదా వేసిన మద్రాస్ హైకోర్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..

## నా భూమి కబ్జా చేశారు!

- సిద్దిపేట జవాన్ భూ కబ్జా ఆరోపణ.. వీడియో షేర్ చేసిన హరీశ్ రావు
- సోషల్ మీడియాలో సైనికుడి ఆవేదన వీడియో
- స్పందించిన మాజీ మంత్రి హరీశ్ రావు
- జిల్లా కలెక్టర్‌కు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సీఎం జోక్యం చేసుకోవాలని జవాన్ అభ్యర్థన



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రక్షణలో పాలుపంచుకుంటున్న ఓ సైనికుడి భూమి కబ్జాకు గురైందంటూ వస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రామస్వామి అనే ఆర్మీ జవాను, తన భూమిని కొందరు ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమంలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఈ వీడియోను చూసిన రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట

వివరాలు 2లో..

## హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీ..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై తిరంగా ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వేలాదిగా జనం తరలి వచ్చారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించింది. అందులో భాగంగా శనివారం (మే 17) ట్యాంక్ బండ్ పై తిరగార్యాలీ చేపట్టారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామీ వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి,

వివరాలు 2లో..



## టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్.. రూ. 770 కోట్ల మేర దెబ్బ



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న టర్కీకి భారత్ నుంచి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయులు 'బాయ్‌కాట్ టర్కీ' నిరసన చేపట్టారు. ఈ ప్రభావం టర్కీ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా 'డెస్టినేషన్ వెడ్డింగ్స్' ద్వారా ఆ దేశం ఆర్జించే ఆదాయంపై తీవ్రంగా పడనుంది. ఈ పరిణామాల వల్ల టర్కీ దాదాపు 90 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని నష్టపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా విదేశాల్లో వివాహాలు

వివరాలు 2లో..

- పాకిస్థాన్‌కు టర్కీ మద్దతుతో భారతీయుల ఆగ్రహం
- టర్కీలో భారతీయ వివాహ వేడుకలు తగ్గుముఖం
- సుమారు 90 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్న టర్కీ
- 'బాయ్‌కాట్ టర్కీ' నినాదంతో వెనక్కి తగ్గుతున్న పర్యాటకులు
- వ్యాపార, వాణిజ్య సంబంధాలపైనా ప్రభావం

## రేవంత్ కు ఉత్తమ్ నుంచి ప్రమాదం పొంచి ఉంది

- కాంగ్రెస్ సర్కారును కూల్చే ఉద్దేశం మాకు లేదన్న గంగుల
- ఐదేళ్లు వాళ్లు పాలిస్తేనే ప్రజలకు కేసీఆర్ విలువ తెలుస్తుందని వ్యాఖ్య
- రేవంత్‌కు సొంత పార్టీ నేతలతోనే అసలు సమస్య అన్న గంగుల

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వా న్ని కూల్చే ఉద్దేశం తమకు ఎంతమాత్రమూ లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

వివరాలు 2లో..






# జెండా వదిలేశారా?

వైసీపీ లో కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలు కామ్ అయిపోయారు. గత ఏడాది కాలం నుంచి వారు వైసీపీలో ఉన్నారా? లేదా? అన్న సంశయం ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. 2019 ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గం నుంచి నంబూరి శంకరరావు, వినుకొండ నియోజకవర్గం నుంచి బొల్లా బ్రహ్మనాయుడులు ఎన్నికయ్యారు. అలాగే తెనాలి నియోజకవర్గం నుంచి అన్నాబత్తుని శివకుమార్ కూడా వైసీపీ నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఇక దెందలూరు నుంచి అబ్బయ్య చౌదరి, గుడివాడ నుంచి కొడాలి నాని, గన్నవరం నుంచి వల్లభనేని వంశీలు ఎన్నికయ్యారు. గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కమ్మ సామాజికవర్గం నుంచి కొడాలి నానికి మాత్రమే కేబినెట్ లో చోటు దక్కింది.

**మౌనంగానే ఉంటూ..**

అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత వైసీపీలో ఉన్న కమ్మ సామాజికవర్గం నేతలందరూ మౌనంగానే ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, అన్నాబత్తుని శివకుమార్ ల అడ్రస్ కూడా దొరకడం లేదు. మైలవరం నుంచి గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ పార్టీ మారి వెళ్లిపోయారు. మిగిలిన వారు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. గుంటూరు కార్పొరేషన్ లో వైసీపీ బలం ఉన్నప్పటికీ టీడీపీ మేయర్ పదవిని సొంతం చేసుకుంటున్నా మాజీ ఎమ్మెల్యేలుగా వీరు చేసిన ప్రయత్నాలు శూన్యమనే చెప్పాలి. కనీసం పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు కూడా కమ్మ సామాజికవర్గం నేతలు దూరంగా ఉంటున్నారు.

**నేతల డైలమా....**

దెందులూరు నియోజకవర్గంలోనూ అబ్బయ్య చౌదరి పెద్దగా యాక్టివ్ గా లేరు. అక్కడ చింతమనేని దెబ్బకు బయటకు కూడా రావడం మానుకున్నారు. ఒకరకంగా వీరిని కమ్మ సామాజికవర్గం ప్రజలు వెలివేసినట్లే కనపడుతుంది. వారు నియోజకవర్గంలో తిరగడానికి కూడా ఇష్టపడటం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీలను అరెస్ట్ చేయడంతో కొంత కమ్మ సామాజికవర్గం నేతలు డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అమరావతికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటం, తమ వైసీపీ ప్రభుత్వం రాజధానిని పట్టించుకోకపోవడంతో ఆ ఎఫెక్ట్ సొంత సామాజికవర్గం నుంచి పడుతుందని వారు అంచనా వేస్తున్నారు. అందుకే దూరంగా ఉండాలని, నాలుగేళ్లకు ముందే బయటకు వచ్చినా ప్రయోజనం లేదని భావించిన నేతలు తర్వాత చూద్దాంలే అన్న ధోరణలో ఉన్నట్లనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేసినా వైసీపీ నుంచి గెలవడం కష్టమేనని భావించి కొందరు రాజకీయాలకు కూడా గుడ్ బై చెప్పనున్నారు.

# రేవంత్ కు ఉత్తమ్ నుంచి ప్రమాదం పొంచి ఉంది

- మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ పార్టీ నుంచి కాకుండా, ఆయన సొంత పార్టీ నేతల నుంచే ముప్పు పొంచి ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు ఐదేళ్ల పాటు పరిపాలిస్తేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని, అప్పుడే కేసీఆర్ పాలన విలువ ఏంటో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లపాటు పాలించాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. రేవంత్ ఐదేళ సీఎంగా కొనసాగాలన్నదే తమ అభిమతమని చెప్పారు. అయితే, రేవంత్ కి ఆయన సొంత పార్టీ నేతల నుంచే సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి నుంచి ప్రమాదం పొంచి ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు అధికారంలో ఉండాలని కేసీఆర్ కూడా ఆకాంక్షించారని, తాము కూడా అదే కోరుకుంటున్నామని పునరుద్ఘాటించారు.

కాగా, ఇటీవల తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా దాదాపు ఇలాంటి వ్యాఖ్యలే చేయడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ప్రభుత్వాన్ని కూలగొడితే తమకేం ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజే, కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగాలని తాము ఆకాంక్షించామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# టర్కీకి భారత్ డెస్టినేషన్ వెడ్డింగ్ షాక్.. రూ. 770 కోట్ల మేర దెబ్బ

- మొదటి పేజీ తరువాయి

చేసుకోవాలనుకునే భారతీయ సంపన్నులకు టర్కీ ఒక ప్రధాన ఆకర్షణగా మారింది. అక్కడి ఇస్తాంబుల్‌లోని చారిత్రక రాజభవనాలు, అందమైన సముద్ర తీర ప్రాంతాలు నూతన వధూవరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో 2018లో కేవలం 13 భారతీయ జంటలు టర్కీలో పెళ్లి చేసుకోగా, గత ఏడాది నాటికి ఈ సంఖ్య ఏకంగా 50కి చేరింది. ప్రముఖ వెడ్డింగ్ ప్లానింగ్ సంస్థ కెస్టోన్ ఉత్సవ్ సీనియర్ ప్రతినిధి నిఖిల్ మహాజన్ మాట్లాడుతూ "భారత్ నుంచి డెస్టినేషన్ వెడ్డింగ్‌ల కోసం టర్కీకి వెళ్లే వారి ద్వారా ఆ దేశ పర్యాటక రంగానికి ఏటా సగటున 140 మిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తోంది" అని తెలిపారు. సాధారణంగా ఒక్కో వివాహానికి సగటున 3 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 25 కోట్లు) వరకు ఖర్చవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇది 8 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 68 కోట్లు) వరకు కూడా ఉంటుందని అక్కడి గణాంకాలు తెలియజేస్తున్నాయి. పెళ్లికి హాజరయ్యే అతిథులు స్థానికంగా పర్యటించడం వల్ల కూడా టర్కీకి అదనపు ఆదాయం సమకూరుతోంది. అయితే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా మద్దతు ప్రకటించడం భారతీయుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. దీంతో దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' నినాదం ఊపందుకుంది. ఇప్పటికే దాదాపు 2,000 మంది భారతీయ పర్యాటకులు తమ టర్కీ పర్యటనలను రద్దు చేసుకున్నారు. ఈ ఏడాది టర్కీలో వివాహం చేసుకోవడానికి సుమారు 30 భారతీయ జంటలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.

కానీ ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో వీరంతా ప్రత్యామ్నాయ వివాహ వేదికలను ఎంచుకునే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనివల్ల టర్కీ సుమారు 90 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 770 కోట్లు) ఆదాయాన్ని కోల్పోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నిరసన పర్యాటకం, వివాహాలకే పరిమితం కాలేదు. టర్కీతో వ్యాపార సంబంధాలను కూడా భారతీయులు క్రమంగా తగ్గించుకుంటున్నారు. పండ్లు, ఆభరణాల వ్యాపారులు టర్కీ నుంచి దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (కెయిట్) కూడా టర్కీ కంపెనీలతో ఎలాంటి వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని పిలుపునిచ్చింది.

# నా భూమి కబ్జా చేశారు!

- మొదటి పేజీ తరువాయి

శాసనసభ్యుడు హరీశ్ రావు వెంటనే స్పందించారు.

జవాన్ రామస్వామి ఎదుర్కొంటున్న సమస్యను ఆయన తీవ్రంగా పరిగణించారు. సదరు వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసిన హరీశ్ రావు, ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకుని, బాధితుడైన సైనికుడికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికుడికి ఇలాంటి అన్యాయం జరగడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. బాధిత జవాన్ రామస్వామి తన వీడియోలో, తన భూమిని అక్రమంగా కబ్జా చేశారని, తనకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కూడా వేడుకున్నారు. తన భూమిని తనకు ఇప్పించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మీకు అనవసరం.. దూరంగా ఉండండి

- మొదటి పేజీ తరువాయి

ఉక్రెయిన్‌లో 30 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని, శాంతి చర్చలకు నిరాకరిస్తే అధ్యక్షుడు పుతిన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ చేసిన హెచ్చరికలపై రష్యా తీవ్రంగా స్పందించింది. స్టార్మర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రష్యా, యుద్ధాన్ని మరింత ఉద్ధృతం చేసేలా యూకే వ్యవహరిస్తోందని ఆరోపించింది. పుతిన్ ను మీరు బెదిరించలేరు... ఇది మీకు సంబంధం లేని విషయం... దూరంగా ఉండండి అని స్పష్టం చేసింది. ఈ మేరకు లండన్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. స్టార్మర్ చేసిన బెదిరింపులను 'బాధ్యతారహితమైనవి'గా రష్యా అభివర్ణించింది. అసలు శాంతి చర్చల ప్రక్రియలో బ్రిటన్ ప్రత్యక్ష భాగస్వామి కాదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా, గతంలో జరిగిన శాంతి చర్చలను అడ్డుకోవడం ద్వారా లండన్ నిరంతరంగా సంఘర్షణను రెచ్చగొడుతూనే ఉందని మాస్కో ఆరోపించింది.

బ్రిటన్ అనుసరిస్తున్న రెచ్చగొట్టే ధోరణులు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని, దౌత్యపరమైన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని రష్యా తన ప్రకటనలో పేర్కొంది. ఇటువంటి వ్యాఖ్యలు ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను మరింత జటిలం చేస్తాయని, శాంతి స్థాపనకు ఏమాత్రం దోహదపడవని స్పష్టం చేసింది. తమపై వస్తున్న ఆరోపణల ద్వారా బ్రిటన్ తన తప్పును తానే అంగీకరిస్తున్నట్లుగా ఉందని రష్యా వ్యాఖ్యానించింది.

# నా హత్యకు కుట్రపన్నాడు: ఎఫ్‌బీఐ మాజీ అధికారిపై ట్రంప్ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

జేమ్స్ కోమీ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో '86 47' అనే కోడ్‌ను పోస్ట్ చేసి, ఆ తర్వాత దానిని తొలగించారు. ఈ కోడ్‌కు "అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం" అనే అర్థం వస్తుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందిస్తూ, "ఆ కోడ్ అర్థం జేమ్స్ కోమీకి కచ్చితంగా తెలుసు. నన్ను హత్య చేయాలనేది అతని ఉద్దేశమని స్పష్టమవుతోంది. కోమీ సమర్థుడు కాకపోవచ్చు, కానీ ఆ కోడ్ అర్థం చేసుకునేంత తెలివి అతనికి ఉంది. దేశాధ్యక్షుడిని చంపాలని కోమీ పిలుపునిచ్చాడు" అని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలపై జేమ్స్ కోమీ స్పందించారు. తాను బీచ్‌లో షెల్స్ చిత్రాన్ని పోస్ట్ చేశానని, అధికారులు దానిని తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఆ నంబర్లను హత్యలకు ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని, అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు రావడంతోనే పోస్ట్‌ను డిలీట్ చేసినట్లు కోమీ వివరణ ఇచ్చారు.

కోమీ పోస్ట్‌పై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కోమీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, గతంలోనూ డొనాల్డ్ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో పెన్సిల్వేనియాలో దుండగుడి కాల్పుల్లో ట్రంప్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లోరిడాలో గోల్ఫ్ ఆడుతుండగా ఓ వ్యక్తి తుపాకీతో ఫెన్సింగ్ వద్దకు రావడం, మరో సమావేశం సమీపంలో ఏకే-47తో ఓ వ్యక్తిని అరెస్టు చేయడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్‌కు భద్రతను భారీగా పెంచారు. తాజా పరిణామాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు.

# ప్రపంచంలోనే తొలి ఏఐ ఆసుపత్రి... సౌదీ అరేబియాలో ప్రారంభం

వైద్య రంగంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. మనుషులకు బదులుగా యంత్రాలే రోగ నిర్ధారణ చేసి, చికిత్స అందించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సౌదీ అరేబియాలో జరుగుతున్న ఓ ప్రయోగం నిరూపిస్తోంది. ప్రపంచంలోనే తొలిసారిగా, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) ఆధారంగా రోగులకు వైద్య సేవలు అందించే క్లినిక్ సౌదీ అరేబియాలో ప్రారంభమైంది. ఈ వినూత్న ప్రయత్నం వైద్య చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. సౌదీ అరేబియాలోని తూర్పు ప్రావిన్స్ అల్-అహ్సాలో గత నెలలో ఈ ఏఐ క్లినిక్ ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది. చైనాకు చెందిన వైద్య సాంకేతిక సంస్థ సిన్యి ఏఐ, సౌదీ అరేబియాకు చెందిన అల్మూసా హెల్త్ గ్రూప్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. 'లీడర్స్' మ్యాగజైన్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్లినిక్‌లో రోగులు తమ సమస్యలను ముందుగా ఏఐ డాక్టర్‌కు వివరిస్తారు. ఆ తర్వాత అవసరమైతే మానవ వైద్యులు రంగంలోకి దిగుతారు.

**ఏఐ క్లినిక్ ఎలా పనిచేస్తుంది?**

ఈ క్లినిక్‌కు వచ్చిన రోగులు ముందుగా 'డాక్టర్ హువా' (%ణతీ ఎఖు%) అనే ఏఐ డాక్టర్‌తో మాట్లాడతారు. ఇందుకోసం వారికి ఒక టాబ్లెట్ కంప్యూటర్ ఇస్తారు. రోగులు తమకున్న ఆరోగ్య సమస్యలు, లక్షణాలను టాబ్లెట్ ద్వారా ఏఐ డాక్టర్‌కు వివరిస్తారు. అచ్చం నిజమైన డాక్టర్ లాగే, ఈ ఏఐ డాక్టర్ కూడా రోగులను మరిన్ని ప్రశ్నలు అడుగుతుంది. మానవ సహాయకుల సాయంతో రోగి శరీర ఉష్ణోగ్రత, ఇతర డేటా, చిత్రాలను సేకరించి విశ్లేషిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయిన తర్వాత, 'డాక్టర్ హువా' ఒక చికిత్సా ప్రణాళికను సిద్ధం చేస్తుంది. అయితే, ఈ ప్రణాళికను మానవ వైద్యుడు క్షుణ్ణంగా సమీక్షించి, ఆమోదముద్ర వేసిన తర్వాతే రోగికి చికిత్స ప్రారంభిస్తారు. ఒకవేళ ఏఐ గుర్తించలేని అత్యవసర పరిస్థితులు తలెత్తితే, మానవ వైద్యులు అందుబాటులో ఉండి సేవలందిస్తారు. అంటే, ఏఐ డాక్టర్లు ప్రాథమికంగా రోగ నిర్ధారణ, చికిత్సా సూచనలు చేసినప్పటికీ, తుది నిర్ణయం మానవ వైద్యులదే. వారిని 'భద్రతా పర్యవేక్షకులు'గా (సేఫ్టీ గేట్‌కీపర్స్) సిన్యి ఏఐ సంస్థ అభివర్ణించింది. షాంఘై కేంద్రంగా పనిచేస్తున్న సిన్యి ఏఐ సంస్థ ఒక ప్రకటనలో, "ఏఐ క్లినిక్ అనేది ఒక వినూత్న వైద్య సేవల వ్యవస్థ. ఇక్కడ ఏఐ డాక్టర్లు రోగిని ప్రశ్నించడం దగ్గర నుంచి మందులు సూచించడం వరకు పూర్తి వైద్య కార్యకలాపాలను స్వతంత్రంగా నిర్వహిస్తారు. మానవ వైద్యులు రోగ నిర్ధారణ, చికిత్స ఫలితాలను సమీక్షించే భద్రతా పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు" అని తెలిపింది.

# హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై తిరంగా ర్యాలీ..

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, బీజేపీ యువమోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా కార్యకర్తలు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

మేప్రిల్ 22న జమ్మూ కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రస్థావరాలను, ఆర్మీ బేస్ లను ధ్వంసం చేసింది ఇండియా. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయ్యిందనీ బీజేపీ శ్రేణులు తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నాయి.

# 2200 మంది అనాథ చిన్నారులకు హెల్త్ కార్డులు

- మొదటి పేజీ తరువాయి

ఈ నిర్ణయంతో కుటుంబం లేదని బాధను తీరుస్తున్నట్లు తెలిపారు. మొదటిసారిగా హైదరాబాదులో 2200 మంది అనాథలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను అందజేస్తున్నా మని, దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఆసరా లేని పిల్లల్ని చేరదీయాలని, వారిని సంరక్షిస్తే నెలకు రూ.4500 ఇస్తామని ప్రకటించారు. చిన్నారులతో కలిసి మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ భోజనం చేశారు.

## కేంద్రం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

పెన్ పవర్ డెస్క్: పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుం ది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయించింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిషికాంత్ దుబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలకు బ్రేక్.. స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

- మొదటి పేజీ తరువాయి

దీంతో త్వరలో విడుదల కావాల్సిన ఫలితాల ప్రక్రియ నిలిచిపోయింది. వివరాల్లోకి వెళితే, మే 4వ తేదీన జరిగిన నీట్ యూజీ 2025 పరీక్ష సందర్భంగా ఒక పరీక్షా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ఈ వివాదానికి కారణమైంది. సరైన వెలుతురు లేకుండానే పరీక్ష రాయాల్సి వచ్చిందని, అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ 13 మంది విద్యార్థులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. పరీక్ష నిర్వహణ ప్రక్రియ, దాని నిజాయతీ, సమగ్రతపై వారు పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, నీట్ యూజీ 2025 ఫలితాల విడుదలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, మధ్యప్రదేశ్ హైకోర్టుకు చెందిన ఇండోర్ బెంచ్ కూడా నీట్ ఫలితాలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. దీంతో దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఫలితాలపై ఆందోళన నెలకొంది.

# మృతి చెందిన తల్లి గోవు చుట్టూ తిరిగిన లేగదూడ

**హైదరాబాద్ పెన్ పవర్:** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పుణ్యక్షేత్ర పట్టణంలో వెంకటేశ్వర కాలనీలో నిండు చూడుతో ఉన్న ఓ గోవు జన్మనివ్వడానికి ముందే మాయ బయటికి రావడంతో రెండు రోజులుగా తీవ్ర అస్వస్థకు గురై ఓ లేగదూడకు జన్మనిచ్చింది. జన్మనిచ్చిన కొద్ది గంటలకే తల్లి గోవు మృతి చెందడంతో లేగదూడ అంబా అని తల్లడిల్లుతూ తన తల్లి శవం చుట్టూ తిరుగుతున్న దృశ్యం చూపరులను కన్నీరు పెట్టించింది. వెంటనే స్పందించిన కాలనీ వాసులతో పాటు వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు మృతి చెందిన గోవును శుద్ధి చేసి ఊరేగింపుగా గోదావరి వొడ్డుకు చేర్చి సమాధి చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తల్లిని విడవకుండా అంబా అంబా అని లేగ దూడ తన తల్లి తో పాటు స్మశాన వాటిక వరకు వెళ్లి శ్రాశోక్తం గా దహన సంస్కారాలు నిర్వహించారు ఆ గోవు పిల్ల పిలిచే పిలుపులకు స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

# మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా చేధించిన వేదాయపాలెం పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** మే 6న హత్యకు గురైన గొల్లపల్లి చిన్నయ్య కేసును వేదాయపాళెం పోలీసులు ఎంతో చాకచక్యంగా చేధించారు. ఫైనాన్షియల్ గొడవలు కారణంగానే చిన్నయ్యని సరస్వతి వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు.
గొల్లపల్లి చిన్నయ్య అలియాస్ చిన్నను సరస్వతి వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. మృతుడు ప్రభుత్వ ఉద్యోగస్తులకు లోన్లు ఇప్పిస్తూ, ఫైనాన్స్ వ్యాపారం చేసేవారన్నారు. ముద్దాయి పేరు మీద తీసుకున్న లోను నగదుతో వ్యాపారం చేద్దామని మోసం చేయడం, %జువీ×% లను మృతుడు కట్టకుండా హేళనగా మాట్లాడడంతో పథకం ప్రకారమే చిన్నయ్యని హత్య చేసినట్లు విచారణలో రుజువైందన్నారు. మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా చేధించిన వేదాయపాలెం పోలీసుల్ని ఆయన అభినందించి రివార్డులు అందచేశారు. నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో నిందితుడు వెంకటేశ్వర్లును మీడియా ఎదుట హాజరుపరచి కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి భూముల్లో సర్వే



**హైదరాబాద్ పెన్ పవర్:** జీడిమెట్ల గ్రామం సుచిత్ర సెంటర్ లో గల సర్వే నెంబర్ 82 లో కోర్ట్ ఆదేశాలు తో భూమి సర్వే చేసారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అతడి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు సేరి శ్రీనివాస్ రెడ్డి & అదర్స్ కి చెందిన 1.27 ఎకరాలో జిల్లా రెవెన్యూ అధికారుల భూసర్వే జరిగింది.
గత యేడాది (19 May 2024) న ఇదే సర్వేనంబర్ లో మా జాగా కబ్జా చేశారని (మల్లారెడ్డి,రాజశేఖర్ రెడ్డి) లపై సేరి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి పేట్ బషీరాబాద్ పి.యస్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. అప్పటి వ్యవహారంలో ఇదే సర్వే నెంబర్ 82లో కోర్టు తీర్పుమేరకు ఈరోజు పోలీసుల భారీ బందోబస్తు మధ్య ఏడీ సర్వే నిర్వహించారు. పోలీసులు ఆ రహదారి లో భారీకేడ్స్ పెట్టి భద్రతను కట్టుదిట్టం చేసారు.

# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన పరీక్షల నియంత్రణ అధికారి

**హైదరాబాద్ పెన్ పవర్:** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని శనివారం శాతవాహన యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రంలోని ప్రతి పరీక్ష హాలును సందర్శించి ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో ఉన్న డిజిటల్ క్లాస్ రూమ్ లో, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ మొదలైన సౌకర్యాలు కలిగి ఉన్నాయని విద్యార్థులు ఈ కళాశాలలోని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ ను ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుంద, మానస, అబ్జర్వర్ స్వప్న బోధ నేతర సిబ్బంది సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇంకా ఎప్పుడు ఇస్తారు

-ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

**హైదరాబాద్ పెన్ పవర్:** భూమిలేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని గ్రామ సభలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు కానీ ఈ గ్రామంలో ఒక్క కూలి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇంకెప్పుడు ఇస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ప్రశ్నించారు. శనివారం మంథని మండలం పోతారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం ఇచ్చే కూలి కూడా పడడం లేదని ఉపాధి సమస్యల పరిష్కారానికి ఈనెల 20న మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ ఆర్ల సదానందంతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# చాదర్ ఘాట్ పీఎస్ పరిధిలో భారీ చోరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** నగరంలోని చాదర్ ఘాట్ పోలీసుల పరిధిలో భారీ చోరీ జరిగింది. వ్యాపారి ఫహిముద్దీన్ ఇంట్లో చోరీ 75 తులాల బంగారు నగలు .రూ.2.50 లక్షల నగదు చోరీ అయ్యాయి. బాధితుడి భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఫహిముద్దీన్ శుక్రవారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులను ఉంచి ఆసుపత్రికి వెళ్లాడు. ఆ సమయంలో ఆగంతకులు ఇంటి వెనుక నుంచి లోనికి ప్రవేశించారు. ఫహిముద్దీన్ తల్లిదండ్రులు నిద్రిస్తున్న గదికి బయట నుంచి గొళ్లెంపెట్టారు. దర్జాగా ఇంట్లోకి ప్రవేశించి రాత్రి చాలా సేపు తిష్ట వేసారు నిందితులు. ఫ్రిడ్జ్ లో పండ్లు తిని బీరువాలో బంగారం.నగదు.ఇతర వస్తువులు చోరీ చేసారు. చోరీ అనంతరం నగలు నగదుతో ఉడాయించారు. తెల్లవారు జామున ఆసుపత్రి నుంచి ఇంటి వచ్చిన ఫహిముద్దీన్, దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేసాడు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసారు. అయన వెంట మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులున్నారు. పంజాగుట్ట నుండి లక్డికపూల్ లో హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకొని మంత్రి ప్రయాణం చేసారు.. ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. మహా లక్ష్మి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని ప్రతి రోజు ఉద్యోగాలు చేసే మహిళలతో పాటు ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలు తెలిపారు. ఉచిత ప్రయాణం వల్ల తమకు నెల వారిగా డబ్బులు ఆదా అవుతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేసారు. కొత్తగా నగరంలో పెద్ద మొత్తం లో ఆర్టీసీ బస్సులు వచ్చాయని ప్రయాణికులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ,లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయనీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు వారికి ప్రత్యేక పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు.



# నెల్లూరు నగరం లో నేరాలు అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక గస్తీలు

**హైదరాబాద్ పెన్ పవర్:** నెల్లూరు నగరం లో శుక్రవారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ స్వయంగా నైట్ బీట్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, పోలీసులు సరైన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారా లేదా?నగరం లో వ్యాపార సముదాయాలు సమయ పాలన పాటిస్తూ వున్నారా లేదా అని ఆరా తీశారు...
నెల్లూరు నగర డిఎస్పి సింధు ప్రియా శుక్రవారం అర్ధరాత్రి నేర నియంత్రణ లో బాగంగా ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి నగరంలో పలుచోట్ల,ముఖ్యమైన జంక్షన్ల వద్ద,శివారు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇప్పటి కే నేరాలకు,నేరస్థులకు కేంద్ర బిందువుగా మారిపోయిన నెల్లూరు నగరాన్ని నేర రహిత నగరంగా మార్చే ప్రక్రియ లో భాగంగా జిల్లా ఎస్పీ జీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన నగర డిఎస్పి సింధు ప్రియా గత కొన్ని రోజులుగా నగరంలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పెట్రోలింగ్ తనిఖీలు నిర్వహిస్తూ త్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ మత్తులో ఉన్న అనేకమందికి పోలీసు పవర్ చూపించారు. సింధుప్రియ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో సరైన కారణము లేకుండా రాత్రిపూట బైకుల్లో తిరుగుతూ సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆకతాయిలు ఈరోజు తమకు దొరకకపోయినా మరొక రోజు ఖచ్చితంగా దొరికి తీరుతారని అప్పుడు కచ్చితంగా పోలీస్ కౌన్సిలింగ్ ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలా ఉన్నారు అనే విషయాలపై ఒకన్నేసి ఉంచాలని మొదటి బాధ్యత తల్లిదండ్రులదని, తాగి తల్లి తండ్రులు మాట వినని పిల్లలు గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నెల్లూరు నగరం లో ఆకతాయిలు తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని నగర డీఎస్పీ సింధు తెలిపారు. .

# జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్న సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన వాలెంటర్ లకు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు, కిట్లను అందజేసిన ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులకు ప్రమాద రూపంలో గాయపడిన 50 వేల రూపాయల బీమా, ప్రమాదంలో మరణించిన 5 లక్షల రూపాయల బీమాను పవన్ కళ్యాణ్ కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరంగాను జూన్ నెలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కనుక అభిమానులు, జనసేన కార్యకర్తలు జనసేన పార్టీ సభ్యుడిగా చేరి జనసేన పార్టీ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజవర్గం లో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకొని మరణించిన 5 మంది జనసేన కార్యకర్తల ద
కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చొప్పున భీమాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని తెలియజేశారు. 2024 సంవత్సరం గాను సభ్యత్వాలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన వాలంటరీలకు, సభ్యత్వం తీసుకున్న క్రియాశీల సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన
నాయకులు అడ్వకేట్ చెన్నమ్మ, రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, దేవా ఆంజనేయులు, భూమా మహేష్ రెడ్డి, బ్రహ్మేంద్ర కుమార్, కోటి , రాజారాం , రమణచారి, చైతన్య, కేశవ, గురుగు సుబ్బయ్య, ఫరూక్ భాష, బండి సుబ్బయ్య, ఆకుల సురేంద్ర, ప్రతాప్, రామయ్య, మైలారు శ్రీను, మహ్మద్ రఫీ, దవనం నరసింహ, లోకేష్ గౌడ్, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యార్థిని మెట్టు హాసిని 66 కేజీలు కథ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో వెండి పతాకం సాధించగా శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పతకాలు సాధించిన కరాటే విద్యార్థిని మెట్టు హాసిని ని, ఆమెకు కరాటేలో శిక్షణ ఇచ్చిన మాస్టర్ కావేటి సమ్మయ్య ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ మాట్లాడుతూ మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో మెట్టు హాసిని బంగారు వెండి పథకాలు సాధించి మంథని పట్టణానికి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు. మరిన్ని అంతర్జాతీయ
పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య శిక్షణలో మరింత మంది విద్యార్థులు అంతర్జాతీయ పోటీలలో పథకాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వీరిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ ఖాన్, బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు,పర్షవేన మోహన్, అజీమ్ ఖాన్, వంగల తిరుమలేష్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పీక్ కు చేరిన విద్యుత్ వినియోగం



**హైదరాబాద్ పెన్ పవర్:** గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, రాబోయే భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని.. భవిష్యత్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రేవంత్ సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి.. రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. ఇది ఒక గొప్ప విజయం. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది.. అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంది. 2025%–%26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని.. భవిష్యత్తు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు.పెరుగుతున్నవిద్యుత్తు అంచనాలకు సరిపడేలా ఉత్పత్తిని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్ పైన దృష్టి సారించాలని ఆదేశించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలని, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని స్పష్టం చేశారుగ్లోబల్ కెపబులిటీ సెంటర్ల హబ్గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని సీఎం రేవంత్ వివరించారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు..ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని.. విద్యుత్తు శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా

సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలని.. సీఎం రేవంత్ ఆదేశించారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు10.ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీల్లేదని, హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సెక్రటేరియట్, నక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని సూచించారు.

# నేరస్తులను గుర్తించేందుకు నయా టెక్నాలజీ

**వరంగల్, మే 17, పెన్ పవర్:** రాష్ట్రంలో పెరిగిపోతున్న నేరాలను కట్టడి చేయడంతో పాటు నేరస్తులను గుర్తించడానికి తెలంగాణ ప్రభుత్వం కొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. గతంలో ఉన్న ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని అప్ గ్రేడ్ చేస్తూ కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పీఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చింది.దేశంలోనే తొలిసారి తెలంగాణ పోలీసులు నేరస్తుల్ని గుర్తించడానికి కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. క్రిమినల్స్‌ను గుర్తించేందుకు ఆటోమేటెడ్ మల్టీ మోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థతో నేరస్తులను సులభంగా, వేగంగా గుర్తించవచ్చని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో కొన్ని సెలెక్టెడ్ స్టేషన్లలో అమలు చేశారు. అది సక్సెస్ కావడంతో విడతల వారీగా అన్ని స్టేషన్లలో వినియోగంలోకి తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు.రాష్ట్రంలో దొంగతనాలు, మర్డర్లు, దాడులు.. ఇలా వివిధ రకాల నేరాలు జరిగినప్పుడు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ సేకరించేవారు. ఆల్రెడీ వారి వద్ద భద్రపరిచి ఉన్న ఫింగర్ ప్రింట్స్ తో వాటిని సరిపోల్చి చూసేవారు.కొన్ని సందర్భాల్లో నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. దీంతోనే తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పీఐ) సిస్టంను అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తో పాటు ఇక నుంచి ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ (పాద ముద్రలు) కూడా సేకరించి ప్రత్యేక డేటాబేస్ లో భద్రపరుస్తారు.రాష్ట్రంలో ఎక్కడైనా రాబరీలు, హత్యలు, ఇతర అఘాయిత్యాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా అనుమానితుల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్, ఫేస్, ఫుట్ ప్రింట్స్ ను సేకరించి, డేటా బేస్ లో ఉన్న ప్రింట్స్ తో పోల్చి చూస్తారు. దీంతో నేర పరిశోధనతో పాటు నిందితులను గుర్తించడం ఈజీ అవుతుందని పోలీసులు చెబుతున్నారు.

**దేశంలోనే తొలిసారి**

ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ (ఏఎంఎఫ్పీఐ) సిస్టం దేశంలో ఎక్కడా అమలులో లేదు. పారిస్ లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ విధానాన్ని వినియోగిస్తుండగా, అదే తీరుగా తెలంగాణ ఫింగర్ ప్రింట్ విభాగాన్ని అప్ గ్రేడ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.అక్కడ నేరస్తులను గుర్తించేందుకు ఈ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుండగా, దేశంలో తొలిసారి తెలంగాణలో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు తెలంగాణలో మొదట నాలుగు స్టేషన్లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ సిస్టంను అమలు చేశారు. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ లో రెండు స్టేషన్లు, సిద్దిపేట కమిషనరేట్ లో ఒకటి, వరంగల్ కమిషనరేట్ లోని హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఈ సిస్టంను అమలు చేసి పరీక్షించారు.ముందుగా ఆయా స్టేషన్ల సిబ్బందికి ట్రైనింగ్ కూడా ఇచ్చారు. అనంతరం వారు వివిధ నేరాలు జరిగినప్పుడు ఈ ఏఎంఎఫ్పీఐ సిస్టంను వినియోగించి సక్సెస్ అయ్యారు. దీంతో ఈ సిస్టంను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసులు ఈ ఆటోమేటెడ్

మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీని దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు స్టేషన్లలో ఈ విధానం సక్సెస్ కాగా.. ఇప్పుడు విడత వారీగా రాష్ట్రమంతటా ఈ సిస్టంను విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నారు.ఫస్ట్ ఫేజ్ లో భాగంగా వరంగల్ కమిషనరేట్ లోని తొమ్మిది స్టేషన్లలో ఈ సిస్టంను వినియోగించేందుకు ఏర్పాట్లు చేశారు. వరంగల్ సెంట్రల్ జోన్ పరిధిలోని ఆరు స్టేషన్లు,

ఈస్ట్ జోన్ లో రెండు, వెస్ట్ జోన్ లో ఒక స్టేషన్ ను ఎంపిక చేసి, మొదట వాటిలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.తెలంగాణ ఫింగర్ ప్రింట్ వింగ్ నుంచి ఆటోమేటెడ్ మల్టీమోడల్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టంకు సంబంధించిన పరికరాలు వరంగల్ కమిషనరేట్ కు చేరుకోగా.. వాటిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సంబంధిత ఫింగర్ ప్రింట్ విభాగం సిబ్బందికి అందజేశారు.ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ సిబ్బందికి ఈ సిస్టంపై పూర్తిస్థాయిలో శిక్షణ అందించామని, ఇకపై నేరస్తులను పట్టుకోవడం మరింత సులువు అవుతుందని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ వివరించారు.

# అధికారులపై మంత్రులు గుర్రు...

**హైదరాబాద్ పెన్ పవర్:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది.పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్..మంత్రులుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు–అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి%ఔ%ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకి పెరిగిపోతుందట.దీంతో కొంతమంది మంత్రులు..తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం..అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుస గుసలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క%ఔ%సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ఆది తనకు సంబంధం లేదని .. పై అధికారులు నిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది . ఇక టూరిజం పాలసీ విషయంలోను సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ %డ%అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట.ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖల పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా .. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట %ఔ% అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట.సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది .. ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరూఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి మంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కరం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.అంతేకాదు%ఔ%తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు

తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట.తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియకుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుండడాన్ని అమాత్యులు జీర్ణించులేకపోతున్నారట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంతే నేరుగా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపుతోంది %ఔ% అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించకపోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## నెంబర్ లేని వాహనాలు సీజ్

**హైదరాబాద్ పెన్ పవర్:** కాకినాడకాకినాడ నగరంలో నెంబర్ ప్లేట్ లేని 80 ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు ఆకస్మిక దాడులు చేసి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ.సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగరాదని అలా తిరిగిన ఎడల నేరం అవుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.. ఈ దాడుల్లో ట్రాఫిక్ సిఐలు రమేష్, రామారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు...

## వరి కొనుగోలు కేంద్రంలో తూకాల మోసం రెండు వెయింగ్ మెషిన్లు సీజ్

**సంగారెడ్డి పెన్ పవర్:** జిన్నారం మండలంలోని వరి కొనుగోలు కేంద్రాన్నితూనికలు, కొలతల శాఖ అధికారి అనిల్ కుమార్ తనిఖీలు చేసారు. వడ్లు తూకం చేయగా 1క్వింటాల్ కి సుమారు రెండు కిలోల వడ్లు తక్కువగా వస్తున్నాయని నిర్దారించారు. ఐకెపి కొనుగోలు కేంద్రలా నిర్వాహకులపై కేసు నమోదు చేసారు. తూకంలోని అవకతవకలు పరిశీలించి రెండు తూకాలను (వేయింగ్ మిషన్స్) ను సీజ్ చేసారు. తరువాత జిన్నారం ఐకెపి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మోసలపై విషయం తెలుసుకొని డీఆర్డీఓ పీడీ జ్యోతి కుడా అకస్మాత్తుగా తనిఖీలు జరిపారు క్వింటాలకు 8 కిలోల దాన్యం అదనంగా వసూళ్లు చేస్తూ సరైన సమయానికి తూకం పెట్టడం లేదంటూ అధికారుల ముందు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రంలో జరుగుతున్నా మోసలపై ఐకేపీ సిబ్బందిపై షాకాజ్ నోటుసులు జారీచేస్తూ,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఆర్డీఓ పీడీ జ్యోతి అన్నారు

## రెక్కాడితే డొక్కాడనోళ్ళం ఈ ఖరీదైన చదువు"కొనలేం"

**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక పేద వాడు నెల అంతా కష్టపడి గొడ్డు చాకిరి చేస్తే పట్టుమని 10000 దాటని సంపాదనతో ఇటు ఇల్లు గడపడమా? అటు పిల్లలను చదివించడమా అని నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఒకనాడు 300 పెడితే ఇంటికి సరిపడా నెల గాసమంతా వచ్చేది, కానీ నేడు పెరిగిన ధరల వల్ల నెల అంతా కష్టపడి సంపాదించిన జీతంలో సగానికి పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వాలు సర్కారు విద్యను నిర్లక్ష్యం చేయడంతో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారైంది. ప్రాథమిక విద్యకి లక్షలాది రూపాయల ఫీజులను తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తుండడం నేడు తెలుగు రాష్ట్రాల్లో కనబడుతోంది. ఒక పూట ఉపవాసం ఉన్నా పర్వాలేదు కానీ, తమ పిల్లలను ప్రయోజకులను చేయాలనే ఆకాంక్షలతో తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రైవేట్ బడులకే పంపిస్తున్నారు. దీన్నే ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు కనీస తరగతి గదులు, మరుగుదొడ్లు, ఆట స్థలాలు ఇలా కనీస సౌకర్యాలు కల్పించకుండా, అర్హత గల స్టాఫ్ ను నియమించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అక్కడక్కడ తల్లిదండ్రులు నిలదీస్తున్నప్పటికీ వారిని తేలికగా తీసుకుంటూ వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకుంటున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు అక్కడక్కడ వీరి అనారోగ్యకర పోకడలకు అడ్డు కళ్లం వేయడానికి ప్రయత్నాలు చేస్తున్న వారినీ మచ్చిక చేసుకుని వారి అక్రమ సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడక్కడ కొన్ని విద్యార్థి, ప్రజా సంఘాలు సైతం ప్రైవేట్ యాజమాన్యాలపై రాజీలేని ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. ఇలా గట్టిగా ఉద్యమస్తున్న ప్రాంతాల్లో, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు దాసోహం అంటున్నారు. దీంతో అక్రమార్కులపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులే చేష్టలుగి అస్త్ర సన్యాసం చేస్తే మా గోడు చెప్పుకునేది ఎవరికని తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేద తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడి బహిరంగ రహస్యమే అని చెప్పవచ్చు. ఈ బహిరంగ దోపిడికి ప్రతిఫలంగా, ప్రతి ఏటా వందల కోట్ల రూపాయలు వారి జేబులు నింపుకుంటున్నారని చెప్పవచ్చు. ఈ తతంగమంతా అధికారంలో ఉన్న అన్ని ప్రభుత్వాలకు తెలిసినప్పటికీ , ప్రభుత్వాలు సైతం వారిని ఏమి చేయలేక చేష్టలుడిగి చూస్తుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా, వారికి చిత్తం వచ్చినట్లుగా ఫీజుల పట్టికలను తయారు చేయించుకోకుండా, ప్రభుత్వ అధికారులతో ఒక కమిటీని వేసి ఫీజులను నిర్వహించాలని రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## విద్యుత్ లైన్లు తెగిపడి అగ్ని ప్రమాదం

**వరంగల్: పెన్ పవర్:** రాయపర్తి మండలం మైలారం శివారు చక్రు తండాలోని 11 కేవీ కరెంటు వైర్లు తెగిపడి తండావాసుల నివాస సముదాయాల మధ్య మంటలు చెలరేగాయి. శనివారం తెల్లవారుజామున ఈదురుగడుపులతో కూడిన మోస్తరు వర్షానికి ఘటన జరిగింది. 11 కేవీ లైన్లు ప్రమాదకరంగా వున్నాయి తొలగించండి అని ఏప్రిల్ 19 తారీఖునే విద్యుత్ అధికారులకి తండా వాసులు పిర్యాదు చేసారు. ఇప్పటివరకు స్పందించని విద్యుత్ అధికారులపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. .

## గాలి వానకు పుష్కరాల పందిళ్లు ధ్వంసం

**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:** కాళేశ్వరంలో గాలివాన బీభత్సం సృష్టించింది. శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి సరస్వతి ఘాటు వద్ద ఏర్పాటుచేసిన చలవ పందిళ్లు, టెంట్లు నేలకొరిగాయి. ఫ్లెక్సీలు ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సరస్వతి ఘాటుకు చేరుకొని పరిస్థితులను పరిశీలించారు.

## ఎన్ ఆర్ ఐలకు అమెరికా షాక్

**హైదరాబాద్, మే 17, పెన్ పవర్:** NRIలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న %ఎ%-1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది.రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే డబ్బులపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, %ఖా% వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది.ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది.ఇది ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది %ఎ-1దీ% లేదా %వా%-1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది.2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది

## పోలీస్ వాహనాలకు పెట్రో బకాయిలు

**అదిలాబాద్, మే 17, పెన్ పవర్:** తెలంగాణలో పోలీసు శాఖ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. పోలీస్ వాహనాలకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతోపాటు, స్టేషన్ నిర్వహణ, వాహన మరమ్మతులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం వల్ల పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పోలీస్ కమిషనరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.పోలీస్ వాహనాలకు ఇంధన సరఫరా కొరత రాష్ట్రవ్యాప్తంగా సమస్యగా మారింది. జనవరి 2025 నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన సరఫరాదారులు సేవలు నిలిపివేస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండగా, సిరిసిల్ల, రామగుండం ప్రాంతాల్లో రూ.40 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపడం కష్టతరంగా మారింది.పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు కేటాయించాల్సిన బడ్జెట్ కూడా గత మూడు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌లలో కనీస సౌకర్యాలైన కార్యాలయ సామగ్రి, విద్యుత్ బిల్లులు, ఇతర నిత్యావసరాలకు కూడా నిధులు అందక, సిబ్బంది సొంత ఖర్చులతో ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

.పోలీస్ వాహనాల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించకపోవడంతో, వాహనాలు రిపేర్ కాకుండా గ్యారేజీల్లోనే ఉంటున్నాయి. దీనివల్ల అత్యవసర సమయాల్లో పెట్రోలింగ్, నేర నియంత్రణ వంటి కీలక విధులు దెబ్బతింటున్నాయి. కొన్ని సందర్భాల్లో, పోలీసులు సొంత డబ్బుతో రిపేర్‌లు చేయించి, బిల్లులు సమర్పించిన తర్వాత సర్దుబాటు చేసుకునే పరిస్థితి నెలకొంది.నిధుల కొరతతో పోలీసు సిబ్బంది తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంధనం, స్టేషన్ నిర్వహణ, వాహన రిపేర్‌ల కోసం ఖర్చు చేసిన డబ్బును తిరిగి పొందడానికి నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఆర్థిక ఒత్తిడి వల్ల పోలీసుల ఉత్సాహం, విధి నిర్వహణపై ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులు కోరుతున్నారు. బిల్లుల చెల్లింపులు, బడ్జెట్ కేటాయింపులను వేగవంతం చేయాలని, లేకపోతే రాష్ట్రంలో చట్టబద్ధత, శాంతిభద్రతల నిర్వహణపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వల్ల రోజువారీ కార్యకలాపాలు, నేర నియంత్రణ ప్రభావితమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, నిధుల కేటాయింపు, బిల్లుల చెల్లింపు ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉంది.

## తెనాలి లో మంత్రి నాదెండ్ల పర్యటన

**తెనాలి: పెన్ పవర్:** రాష్ట్ర ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఉదయం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ బొమ్మ దగ్గర నుంచి కవిరాజా పార్క్ మీదగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. స్థానిక ప్రజల వద్ద నుండి సమస్యలని నేరుగా అడిగి తెలుసుకున్నారు. అధికారుల సమక్షంలోనే పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు

## ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు

**గచ్చిబౌలి: పెన్ పవర్:**ప్రపంచ సుందరి పోటీల్లో భాగంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న స్పోర్ట్స్ ఫైనల్స్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,
మిస్ వరల్డ్ ఫౌండర్ జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఎంపీ, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాల, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం హనుమంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. హాజరైన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు, క్రీడాకారులు తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్ , రోలర్ స్కేటింగ్ ప్రదర్శన చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ యోగాసనాలు చేశారు. తరువాత బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు.

# పాపం... ఇప్పట్లో బెయిల్ కష్టమే...

**విజయవాడ, మే 17, పెన్ పవర్:** మాజీ ఎమ్మెల్యే వంశీని కేసుల మీద కేసులు వెంటాడుతున్నాయా? ఇప్పట్లో ఆయనకు బెయిల్ లభించడం కష్టమేనా? ఒక కేసు తర్వాత మరో కేసు మీద పడుతుండడంతో ఇక ఆయన జైలు నుంచి బయటకొచ్చేది కష్టమేనా? అంటే అవుననే సమాధానం వస్తోందని రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయివంశీపై తాజాగా నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు కోర్టు రిమాండ్ విధించడంతో ఇక ఆయనకు ఇప్పట్లో బెయిల్ రానట్లే అన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. అంతేకాదు..వంశీపై పోలీసులు మరో రెండు కేసులను నమోదు చేయడంతో ఆయన మెడకు ఉచ్చు బిగిసినట్లే అన్న చర్చ నడుస్తోంది. ఇంతకీ వంశీపై నమోదైన కేసులెన్నీ..గత ప్రభుత్వంలో చేసిన కొన్ని పనులు ఆయన్ని వెంటాడుతున్నాయా?వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కేసులు వెంటాడుతున్నాయి. వంశీకి తాజాగా నూజివీడు కోర్టు రిమాండ్లో మరో రిమాండ్ విధించింది. బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో న్యాయస్థానం ఆయనకు ఈనెల 29 వరకు రిమాండ్ విధించింది. ఇదే కేసులో వంశీతో పాటు ఆయన ప్రధాన అనుచరుడు ఓలుపల్లి మోహన్ రంగారావుకు కూడా 14రోజుల రిమాండ్ విధించారు.మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీపై పీటీ వారెంట్కు నూజివీడు కోర్టు అనుమతి ఇచ్చింది. వంశీపై వరుసగా కేసులు నమోదు అవడంతో పాటు రిమాండ్ ఖైదీగా విజయవాడ జైలులో కొనసాగుతున్నారు. ఇప్పటికే వంశీపై గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 71వ నిందితుడిగా ఉన్నారు. ఆ కేసు నుంచి బయటపడేందుకు ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ను కిడ్నాప్ చేసి బెదిరించిన కేసులో ఏ1గా ఉన్నారు. మరోవైపు భూకబ్జా కేసుకు సంబంధించి వంశీపై మరో కేసు నమోదైంది.ఈ రెండు కేసుల్లో ఇప్పటికే వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా ఆయనపై గన్నవరం పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు అయ్యింది. గన్నవరం నియోకజవర్గం కొండపాలూరులో జరిగిన అక్రమ క్వారీ గ్రావెల్ తవ్వకాలపై కేసు నమోదు చేశారు పోలీసులు. వంశీ, అతని అనుచరులపై గనులశాఖ ఏడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్టు సమాచారం. మొత్తం 58 పేజీలతో గనులశాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపైన పిటి వారెంట్ కోర్టులో దాఖలు చేయాలని



పోలీసులు నిర్ణయించారు.వల్లభనేని వంశీపై 2019 ఎన్నికలకు ముందు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు ఇదివరకే నమోదైనా..ఆ కేసును రీ ఓపెన్ చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కోరారు. 2019లో వంశీ తన నియోజకవర్గంలోని 3 మండలాల్లో ఇళ్ల పట్టాలిచ్చారు. స్థలం ఎక్కడో చూపకుండా అప్పట్లో పట్టాలిచ్చారు. ఈ వ్యవహారం ఎన్నికలయ్యాక వెలుగుచూసింది. బాపులపాడు మండలంలో వెలుగుచూసిన నకిలీ ఇళ్ల పట్టాల ఉదంతం గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో కూడా ఉందని తేలింది. తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఈ పట్టాలిచ్చారన్నది వంశీపై అభియోగం. బాపులపాడు తహసీల్దార్పీఎస్ లో కేసు పెట్టారు. ఈ కేసు తర్వాతే వంశీ..జగన్కు దగ్గరకావడంతో ఆ తర్వాత కేసు మరుగున పడిపోయింది. అయితే గన్నవరం ఎమ్మెల్యే డిమాండ్తో ఈ కేసు రీ ఓపెన్చేసే పరిస్థితి కనిపిస్తోంది. అలాగే, అనుమతులు లేకుండా 210 కోట్ల మేర మట్టిని అక్రమంగా తరలించినట్లు విజిలెన్స్అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం కూడా నిర్ధారించినట్టు తెలుస్తోంది. దీనిపై కూడా కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. వంశీ తప్పించుకోకుండా ఉండేందుకు కేసులన్నీ బనాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.వల్లభనేని వంశీని కృష్ణలంక పోలీసు స్టేషన్కు తీసుకొచ్చిన సమయంలోనే ప్రభుత్వాసుపత్రి సమీపంలో నిఘా వర్గాలకు చెందిన అత్యున్నత అధికారులు భేటీ అయ్యారట. రెండు జిల్లాల్లో వంశీ చేసిన అరాచకాలేంటి? వాటికి సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా? వంటి వివరాలను సేకరించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వంశీ వ్యాపార కార్యకలాపాలు ఏంటి? వంశీ అనుచరులు, వారిపై ఉన్న వివాదాలు వంటి వాటిపై కూడా ఆరా తీస్తున్నారు.ఇలా ఒకదాని తర్వాత మరొకటి కేసులు నమోదు చేసి ఆయన్ని విజయవాడ జైలు నుంచి బయటకు రాకుండా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా పావులు కదుపుతుందన్న చర్చ ఏపీ రాజకీయవర్గాల్లో కొనసాగుతోంది. ఒక కేసులో బెయిలొస్తే%ొ%మరో కేసును బనాయించి జైల్లోనే ఉండేవిధంగా ప్లాన్ చేస్తున్నారట. వైసీపీ హయాంలో ఆయన చేసిన అవినీతి చిట్టా మొత్తాన్ని వెలికితీయాలన్న ఆలోచనలో ఉందట కూటమి సర్కార్. మరి రానున్న రోజుల్లో వంశీ రాజకీయ భవిష్యత్ ఏంటన్నదది ఆసక్తికరంగా మారింది. వరుసు కేసులతో ఇలా రిమాండ్ ఖైదీగా విజయవాడ జైల్లోనే ఉంటారా లేక కొద్ది రోజుల తర్వాత బెయిల్ పై బయటకు వస్తారా అన్నది చూడాల్సి ఉంది.

# ఉగ్రవాదులను అప్పగిస్తేనే పాక్‌కు సింధు జలాలు

**న్యూఢిల్లీ, మే 17, పెన్ పవర్:**
భారత్%-%పాకిస్థాన్ సంబంధాలలో సింధూ జలాల ఒప్పందం ఎప్పుడూ కీలకమైన అంశంగా ఉంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ తీసుకున్న కఠిన చర్యలు, ముఖ్యంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసే దిశగా అడుగులు వేయడం, పాకిస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ ఆర్థిక, వ్యవసాయ రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. పాక్ ఇప్పుడు చర్చలకు సిద్ధమని ప్రకటిస్తూ భారత్‌ను ఒప్పందాన్ని పునఃసమీక్షించాలని వేడుకుంటోంది.సింధూ జలాల ఒప్పందం 1960లో భారత్, పాకిస్థాన్ మధ్య, ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, సింధూ నదీ వ్యవస్థలోని ఆరు నదులను రెండు దేశాల మధ్య పంచుకున్నారు. బియాస్, రావి, సట్లెజ్ నదుల నీటిని భారత్‌కు, సింధూ, జీలం, చీనాబ్ నదుల నీటిని పాకిస్థాన్‌కు కేటాయించారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య అనేక యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, దాదాపు ఆరు దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇది అంతర్జాతీయంగా విజయవంతమైన నీటి పంపిణీ ఒప్పందంగా పరిగణించబడుతుంది.పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది, ఇందులో సింధూ నదీ వ్యవస్థ నీరు ప్రధానమైన వనరు. దాదాపు 80% వ్యవసాయ భూములు ఈ నీటిపై ఆధారపడతాయి. భారత్‌లోనూ జమ్మూ%-%కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ నదులపై ఆధారపడతాయి.2025లో జమ్మూ%-%కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి భారత్%-%పాకిస్థాన్ సంబంధాలలో మరోసారి ఉద్రిక్తతలను రేకెత్తించింది. ఈ దాడిని పాకిస్థాన్ మద్దతు ఉన్న ఉగ్రవాద సంస్థలు చేసినట్లు భారత్ ఆరోపించింది. ఈ సంఘటన తర్వాత భారత్ కఠిన వైఖరి అవలంబించి, సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసే దిశగా చర్యలు తీసుకోవడం ప్రారంభించింది.భారత్ తన నియంత్రణలో ఉన్న నదుల నీటిని పూర్తిగా ఉపయోగించుకునేందుకు, ఆనకట్టలు, జలాశయాల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. జమ్మూ%-%కాశ్మీర్‌లో కొత్త జలవిద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించడం, నీటి ప్రవాహాన్ని నియంత్రించడం వంటి చర్యలు పాకిస్థాన్‌లో ఆందోళనను



రేకెత్తించాయి. ఈ చర్యలు పాకిస్థాన్‌కు నీటి కొరతను సృష్టించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.సింధూ నదీ వ్యవస్థ నీటిపై ఆధారపడిన పాకిస్థాన్ వ్యవసాయ రంగం ఈ చర్యల వల్ల తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. పంజాబ్, సింధ్ ప్రాంతాలలో సాగునీటి కొరత ఏర్పడితే, ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి, ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతుంది. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాకిస్థాన్‌కు ఇది మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. సింధూ జలాల ఒప్పందం అంతర్జాతీయ ఒప్పందం కావడంతో, దాన్ని రద్దు చేయడం లేదా ఉల్లంఘించడం వల్ల భారత్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. పాకిస్థాన్ ఈ అంశాన్ని ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్య సమితి వంటి వేదికలలో లేవనెత్తేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, భారత్ యొక్క దఢమైన వైఖరి పాకిస్థాన్‌ను చర్చల బాట పట్టేలా చేసింది.పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యలు పాకిస్థాన్‌ను దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయి. ఒప్పందాన్ని పునఃసమీక్షించాలని, చర్చలకు సిద్ధమని పాకిస్థాన్ ప్రకటించడం దీనికి నిదర్శనం. గతంలో ఉగ్రవాదంపై భారత్ ఆరోపణలను తోసిపుచ్చిన పాకిస్థాన్, ఇప్పుడు దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ఆసక్తి చూపుతోందిపాకిస్థాన్ తన ఆర్థిక, వ్యవసాయ సమస్యలను అంతర్జాతీయంగా లేవనెత్తి, భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. చైనా, సౌదీ అరేబియా వంటి మిత్ర దేశాల మద్దతును కోరుతూ, సింధూ జలాల సమస్యను రాజకీయంగా ఉపయోగించే అవకాశాన్ని వెతుకుతోంది.భారత్ తన నియంత్రణలో ఉన్న నదులపై జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. కిష్త్వార్, రత్లే వంటి ప్రాంతాలలో కొత్త ఆనకట్టల నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు పాకిస్థాన్‌కు నీటి ప్రవాహాన్ని తగ్గించే అవకాశం ఉంది.సింధూ జలాల ఒప్పందంపై భారత్ తీసుకున్న కఠిన నిర్ణయం పాకిస్థాన్‌ను ఆర్థిక, వ్యవసాయ సంక్షోభం వైపు నెట్టివేసింది. అయితే, ఈ ఉద్రిక్తత అంతర్జాతీయ ఒత్తిడిని, రాజకీయ సవాళ్లను తెచ్చే అవకాశం ఉంది. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు, సమన్వయం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకం కానుంది.

# మండలి చైర్మన్ పై అవిశ్వాసం..

**విజయవాడ, మే 17, పెన్ పవర్:**
ఏపీలో( కూటమి దూకుడు మీద ఉంది. పాలనాపరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి కూడా హాజరు కావడం లేదు. జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రకటనలు చేస్తున్నారు తప్ప.. నేరుగా ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలి కొండంత అండగా నిలుస్తోంది. ఆ పార్టీ బలమైన వాయిస్ వినిపించగలుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి పై చేయి సాధించాలని కూటమి భావించింది. కానీ ఈ ప్రయత్నాన్ని కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డు తగులుతోంది. శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు ద్వారా ఆ రాజీనామాలు ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టింది. దీంతో కూటమి తాజాగా ఓ నిర్ణయానికి వచ్చింది. ఏకంగా శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజును దించేయాలన్న నిర్ణయానికి రావడం విశేషం.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఆ పార్టీ బలం శాసనమండలిలో 38. అయితే ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. వారు రాజీనామాలు ప్రకటించి ఆరు నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో వారు త్రిశంకు స్వర్గంలో ఉండిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేక.. వేరే పార్టీలో చేరలేక సతమతం అవుతున్నారు. తమ రాజీనామాను ఆమోదించాలని వారు లేఖలు రాస్తున్న చైర్మన్ మోసేన్ రాజు స్పందించడం లేదు. తాము సరైన ఫార్మేట్ లో రాజీనామా చేసినా చైర్మన్ స్పందించకపోవడంపై రాజీనామా చేసిన వారంతా ఆగ్రహంతో ఉన్నారు. న్యాయ పోరాటానికి సైతం సిద్ధపడుతున్నారు.ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత.. పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ వంటి ఎమ్మెల్సీలు అంతా రాజీనామా బాట పట్టారు. ఇటీవల శాసనమండలి వైస్ చైర్మన్ జియాఖానం సైతం రాజీనామా చేశారు. అయితే వీరంతా ఫార్మేట్లో రాజీనామా చేసిన.. మండలి చైర్మన్ ఆమోదించడం లేదు. నిత్యం పెండింగ్ లో పెడుతున్నారు. కనీసం సమాధానం కూడా ఇవ్వడం లేదు. ఎన్నిసార్లు లేఖలు రాసినా వారు స్పందించడం లేదు. అయితే వారంతా రాజీనామా చేసి కూటమి పార్టీల్లో చేరాలనుకున్నారు. అలా ఖాళీ అయిన స్థానాలు కూటమి ఖాతాలో చేరే అవకాశం ఉంది. అదే జరిగితే కూటమి బలం అమాంతం పెరగనుంది. వైయస్సార్

కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుముఖం పట్టనుంది. అందుకే శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు ద్వారా ఆ రాజీనామాలు ఆమోదించకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది.మరోవైపు శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు పదవీకాలం 2028 వరకు ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి.. కూటమి బలం పెరగాలంటే మరో ఏడాదిన్నర వేచి చూడాల్సి ఉంది. అందుకే టిడిపి కూటమి ఒక బలమైన నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఏకంగా చైర్మన్ మోసేన్ రాజు పై అవిశ్వాసం పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఒక పదిమంది ఎమ్మెల్సీల వరకు కూటమి వైపు వచ్చారు. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. అటువంటి వారితో అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేయించి మోసేన్ రాజును చైర్మన్ కుర్చీ నుంచి దించేందుకు టిడిపి కూటమి గట్టిగానే ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# జనసేన కోటాలో లింగమనేని

**గుంటూరు, మే 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి

ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.

# దుర్గగుడిలో అడగడుగునా దోపిడీ

**విజయవాడ, మే 17, పెన్ పవర్:**
బెజవాడ దుర్గమ్మ.. ఎంతోమందికి ఆరాధ్య దైవం. అమ్మవారి దర్శనం కోసం ఏపీలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా.. వేరే రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. కానీ.. అమ్మవారి సన్నిధిలో దోపిడీ చూశాక ముక్కున వేలేసుకుంటున్నారు. కొండపైకి వెళ్లడం మొదలు.. కిందకు వచ్చేదాకా భక్తులను దారుణంగా దోచుకుంటున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి.. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం. కానీ ఇప్పుడు దోపిడీకి కేంద్రంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా అక్కడ వ్యాపారులు, సిబ్బంది భక్తుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొండపైకి ఎక్కడం మొదలు.. కిందకు దిగే వరకు.. ప్రతీచోట డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అమ్మవారి కొండపైకి వెళ్లడానికి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. కానీ.. అవి సరిపడా లేవు. ఎప్పుడో వస్తున్నాయి. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో.. భక్తులు వేడికి తాళలేక.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వారధి కింద నుంచి కొండపైకి వెళ్లడానికి సెవెన్ సీటర్ వాహనాలను నడుపుతున్నారు. వీటిల్లో ఎక్కించడానికి అక్కడ విధులు నిర్వహించే ఆలయ సిబ్బంది సహకరిస్తున్నారు. అటు ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఉండే సిబ్బంది కూడా.. భక్తుల వాహనాలకు ఆంక్షలు పెడుతున్నారు. కానీ.. కొండపైకి వచ్చే ప్రైవేటు వాహనాలను మాత్రం ఆపడం లేదు. వీటిల్లో ఒక్కో భక్తుడి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారుఏదోలా కొండపైకి వచ్చిన భక్తులు.. అక్కడా దోపిడీకి గురవుతున్నారు. సాధారణంగా రూ.20 ఉండే వాటర్ బాటిల్‌ను రూ.30కి విక్రయిస్తున్నారు. ఇందేటని ప్రశ్నిస్తే.. ఇష్టం ఉంటే కొనుక్కో.. లేదంటే లేదు.. అని గద్దిస్తున్నారు. కూల్ డ్రింక్స్ విక్రయాల పరిస్థితి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కొండపైన ఫోటోలు తీసేవారు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. గతంలో మాదిరిగా కాకుండా.. అమ్మవారి కొండపైకి ఎక్కడానికి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. వృద్ధులు,



వికలాంగులు, చిన్న పిల్లలు, వారి తల్లిదండ్రులను లిఫ్ట్‌లో పైకి తీసుకెళ్లాలి. కానీ.. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డబ్బులు వసూలు చేసి.. లిఫ్ట్‌లో ఎక్కిస్తున్నారనే ఆరోపమలు ఉన్నాయి. ఇటు కొండపైనుంచి కిందకు దిగడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో బస్సులు సరిపోవడం లేదు. దీంతో ప్రైవేటు వాహన యజమానులు అక్కడికి వచ్చి.. భక్తులకు మాయమాటలు చెప్పి.. వాహనాల్లో ఎక్కిస్తున్నారు. ఇలా ప్రతీచోట.. భక్తులు దోపిడీకి గురవుతున్నారు. అక కొండపైకి ఎక్కాక.. గతంలో మాదిరిగా లేదు. ఏది ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. దర్శనం తర్వాత భక్తులు బయటకు రావడానికి కూడా సరైన మార్గం లేదు. లడ్డూ ప్రసాదం ఎక్కడ విక్రయిస్తారో తెలియక చాలామంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. సిబ్బందిని అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పిస్తారు. ఇక్కడైతే.. మామూలు దోపిడీ లేదు. ఒక్కో భక్తుడి దగ్గర ఆలయ అధికారులు రూ.40 తీసుకొని టోకెన్ ఇస్తున్నారు. కానీ.. తీరా అక్కడికి వెళ్లాక రూ.100 ఇస్తేనే తలనీలాలు తీస్తున్నారు. ఇవ్వకపోతే.. బూతులు తిడుతున్నారు. ఆగమాగం తలనీలాలు తీస్తున్నారు. పుట్టు వెంట్రుకలు అయితే.. ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారు.

# ఉద్యోగుల బదిలీకి మార్గదర్శకాలు...

**విశాఖపట్టణం, మే 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 16 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న ఆంక్షల్ని సడలించారు. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు. ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు.

మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు.

ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్‌గా పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు. ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు.

ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు. మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి**

పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు. బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు. దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు. ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి.

**ఏజెన్సీలకు ప్రాధాన్యత..**

నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్-ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.

ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది.

ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి.

ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో... బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

ఉద్యోగ సంఘాల నేతలకు అవకాశం

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి నేతలకు మూడు టర్మ్‌లకు మినహాయింపు ఉంటుంది. ఆఫీస్ బేరర్లకు మూడు విడతలు పూర్తయ్యే వరకు లేదా ఒకే స్టేషన్లో 9 ఏళు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్ఓడిలకు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది. ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థనలు పరిశీలించి ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత విభాగాధిపతులపై ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే వాటిని తీవ్రంగా పరిగణిస్తారు

## మెట్రో రైలు ప్రాజెక్టులపై ముందడుగు

**విశాఖపట్టణం, మే 17, పెన్ పవర్:** ఏపీలో మెట్రో రైలు ప్రాజెక్టులపై కీలక ముందడుగు పడింది. పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో ఎండీ సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశానికి కేఎఫ్ డబ్ల్యు, ఏఎఫ్ డీ, ఏడీబీ, ఎన్డీబీ, ఏఐఐబీ, జైకా, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు హాజరయ్యారు. వీరంతా విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్స్ ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విశాఖ మెట్రోకి 6వేల 100 కోట్లు, విజయవాడ మెట్రోకి 5వేల 900 కోట్ల రుణం సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో త్వరలో రెండు మెట్రో రైల్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. దీనికి సంబంధించి విశాఖ, విజయవాడలో మెట్రో రైల్ ఏర్పాటు చేయాలని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోయింది. గత ఐదేళు ఈ ప్రాజెక్ట్ గురించి ఎవరూ పట్టించుకోలేదు. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మెట్రో రైల్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించి విదేశీ బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో త్వరలో మెట్రో రైలు పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. తక్కువ వడ్డీకి ఎవరైతే రుణాలు ఇస్తారో వారితో చర్చలు జరిపి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలని భావిస్తున్నారు. మెట్రో రైలు వెళ్లే ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతానికి మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రుణాలు ఇచ్చేందుకు %ఖఫీఔ, ాఖీణ, ాణదీ, చీణదీ, ా××దీ, జీ×జూా%, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. విశాఖ మెట్రో రైలుకి 6100 కోట్లు, విజయవాడ మెట్రో రైలుకి 5వేల 900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. తక్కువ వడ్డీకి ఎవరైతే లోన్ ఇస్తారో ఆ బ్యాంక్ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సమన్యాయం ఎక్కడ అంటున్న జనసైనికులు



**విజయవాడ, మే 17, ( పెన్ పవర్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదవుల విషయంలో అందరికీ సమాన న్యాయం చేయలేకపోతున్నారంటున్నారు. కేవలం కొందరికే పదవులు దక్కడంతో మిగిలిన వారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. పార్టీ నాయకత్వంతో టచ్ లో ఉన్నావారితో పాటు ఎంపిక చేసిన కొందరికే నామినేటెడ్ పదవులు లభిస్తున్నాయంటున్నారు. ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో బీసీలకు, శెట్టి బలిజ సామాజికవర్గాలకు దక్కింది తక్కువేనని అంటున్నారు. ఎక్కువగా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకే పదవులు ఇవ్వడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. గత ఎన్నికల్లో అన్ని సామాజికవర్గాలు కలసి పని చేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందన్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినప్పటికీ తమకు టిక్కెట్లు దక్కకపోయినా తాము చెప్పిన వారికి సీట్లు రాకపోయినా పార్టీ కోసం, పవన్ కల్యాణ్ కోసం పనిచేశామని అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న అసహనం ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ మిగిలిన సామాజికవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాపు సామాజివర్గమే గత ఎన్నికల్లో గెలిపించలేదని, కులాలు, మతాలకు అతీతంగా పనిచేయబట్టే అంతటి అద్భుతమైన విజయాన్ని సాధించామని అంటున్నారు. సోషల్ మీడియాలోనూ ఎక్కువగా ఈ ఎంపికపై వ్యతిరేకంగా పోస్టులు కనిపిస్తున్నాయి.. పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ మాటలు ఆచరణలో కనిపించడం లేదంటున్నారు. నిజంగా క్షేత్రస్థాయిలో పని చేసిన వారికి పదవులు ఆశించకుండా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షతోనే కసితో పనిచేశామని చెబుతున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల భర్తీ చూసిన వారికి ఎవరికైనా కాపులకు అధిక ప్రాధాన్యత మిస్తున్నట్లు స్పష్టంగా కనిపించడంతో మిగిలిన సామాజికవర్గాలు కొంత గుర్రుగా ఉన్నాయి. అయితే భర్తీ కావాల్సిన పోస్టులు చాలా ఉన్నాయని, దశలవారీగా అందరికీ అవకాశం కల్పిస్తామని పార్టీ నాయకత్వం చెబుతుంది. మొత్తం మీద పదవుల పంపకం మాత్రం జనసేన పార్టీలో కాక రేపుతుంది. వన్ బై వన్ వరసగా అందరికీ పోస్టులు దక్కుతాయని పవన్ కల్యాణ్ కూడా హామీ ఇస్తున్నారు. అంతవరకూ ఓపిక పట్టాలని కోరుతున్నారు.

## నేతలను నిలుపుకొనేది ఎలా



**విజయవాడ, మే 17, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి. కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్షమని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, ఛైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# లక్నోతో మ్యాచ్‌కు గుజరాత్ స్పెషల్ జెర్సీ.. ఎందుకంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో భాగంగా గురువారం (మే 22) గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జయింట్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ లో గిల్ సేన సరికొత్త జెర్సీలో మైదానంలోకి దిగబోతుంది. లావెండర్ కలర్ లో ఉన్న గుజరాత్ కొత్త జెర్సీ క్రికెట్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు.. క్యాన్సర్ రోగులను ఆదుకునేందుకు ఇది తమ ప్రత్యేక ప్రచారమని తెలుస్తుంది. లావెండర్ రంగు జెర్సీ ధరించి గుజరాత్ ఆటగాళ్లు గత సీజన్ లో సన్ రైజర్స్ పై మ్యాచ్ ఆడారు. ఈ సారి అదే జెర్సీతో లక్నోపై మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతున్నారు. లావెండర్ సాధారణంగా అన్నవాహిక క్యాన్సర్‌కు రంగు. కానీ ఇప్పుడు ఇది అన్ని రకాల క్యాన్సర్‌లకు ఉపయోగిస్తున్నారు. లావెండర్ జెర్సీని ధరించి గతంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్టు కూడా ఆడింది. 2015 సీజన్‌లో మాజీ భారత స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ నేతృత్వంలో ఈ జెర్సీలో మ్యాచ్ ఆడింది. స్వయంగా క్యాన్సర్‌ను జయించిన యువరాజ్ సింగ్ చొరవతో ఢిల్లీ జట్టు లావెండర్ జెర్సీ ధరించి క్యాన్సర్‌పై ప్రచారం నిర్వహించింది. లీగ్ దశలో హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్ ఆడుతోన్న గుజరాత్ టైటాన్స్.. సరికొత్త జెర్సీలో కనిపించనుంది. ప్రస్తుత సీజన్ లో గుజరాత్ టైటాన్స్ హవా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్ ల్లో 8 విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఈ టోర్నీలో గిల్ సేన మరో మూడు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఒక మ్యాచ్ గెలిచినా ప్లే ఆఫ్స్ చేరడం గ్యారంటీ. రెండు మ్యాచ్ ల్లో గెలిస్తే టాప్ 2 లో నిలవొచ్చు. గుజరాత్ తమ తదుపరి మ్యాచ్ ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆదివారం (మే 18) తలపడనుంది. ఆ తర్వాత సొంతగడ్డపై లక్నో సూపర్ జయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడుతుంది.

# వెస్టిండీస్ క్రికెట్ షాకింగ్ నిర్ణయం.. రెండేళ్లు టెస్ట్ ఆడకపోయినా కెప్టెన్సీ బాధ్యతలు



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ మెన్స్ టెస్ట్ జట్టుకు ఆ దేశ క్రికెట్ బోర్డు కొత్త కెప్టెన్ ను ఎంపిక చేసింది. టెస్ట్ కెప్టెన్సీ నుంచి క్రెయిగ్ బ్రాత్‌వైట్ గత నెలలో వైదొలిగాడు. దీంతో అతని స్థానంలో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆల్ రౌండర్ రోస్టన్ ఛేజ్ ను టెస్ట్ కెప్టెన్ గా శనివారం (మే 17) అధికారికంగా ప్రకటించింది. ఛేజ్ రెండు సంవత్సరాలుగా టెస్ట్ క్రికెట్ ఆడకున్నా ఈ స్పిన్ ఆల్ రౌండర్ కే కెప్టెన్సీ పగ్గాలు అప్పగించడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రెయిగ్ బ్రాత్‌వైట్ స్థానంలో ఛేజ్ టెస్ట్ పగ్గాలు చేపడతాడు. 2021 లో టెస్ట్ కెప్టెన్సీ చేపట్టిన బ్రాత్‌వైట్ తన నాలుగేళ్ల కెప్టెన్సీకి గుడ్ బై చెప్పాడు. రోస్టన్ చేజ్ మార్చి 2023లో దక్షిణాఫ్రికాపై తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. రెండు సంవత్సరాలుగా సుదీర్ఘమైన ఫార్మాట్‌కు దూరంగా ఉన్న అతను తిరిగి జట్టులోకి రావడమే కాకుండా కెప్టెన్సీకి ఎంపికయ్యాడు. 2023 నుండి వెస్టిండీస్ 13 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. అయితే చేజ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌గా పరిగణించలేదు. జూన్, జూలైలలో ఆస్ట్రేలియా వెస్టిండీస్ లో మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నుంచి ఛేజ్ తన కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరిస్తాడు. జూన్ 25 నుండి బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ తో సిరీస్ ప్రారంభమవుతుంది. 2016 నుంచి ఛేజ్ వెస్టిండీస్ టెస్ట్ క్రికెట్ లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 49 టెస్టుల్లో 26.33 సగటుతో 2265 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్ లో 85 వికెట్లు పడగొట్టాడు. క్రికెట్ వెస్టిండీస్ జస్టిన్ గ్రీవ్స్, జాషువా డా సిల్వా, జాన్ కాంప్‌బెల్, జోమెల్ వారికన్, టెవిన్ ఇమ్లాచ్, రోస్టన్ చేజ్‌లను టెస్ట్ కెప్టెన్సీ అభ్యర్థులుగా షార్ట్‌లిస్ట్ చేసింది. తీవ్రమైన పరిశీలన తర్వాత, అధికారులు రోస్టన్ చేజ్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించాలని నిర్ణయించారు.

# క్యాపిటల్స్ మాస్టర్ ప్లాన్ ఫలిస్తుందా.. మరో ప్రయోగానికి రాహుల్ రెడీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్ర ఒత్తిడిలో కనిపిస్తోంది. తొలి నాలుగు మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ బెర్త్ రేస్ లో అందరి కంటే ముందున్న ఢిల్లీ.. ఆ తర్వాత వరుస ఓటములు ఆ జట్టును కృంగదీశాయి. తొలి నాలుగు మ్యాచ్ ల్లో విజయం సాధించిన అక్షర్ సేన.. ఆ తర్వాత జరిగిన 7 మ్యాచ్ ల్లో రెండే గెలిచింది. ప్లే ఆఫ్స్ కు చేరాలంటే ఢిల్లీకి మిగిలిన మూడు మ్యాచ్ ల్లో రెండు విజయాలు తప్పనిసరి. మూడు మ్యాచ్ లు కూడా ముంబై, పంజాబ్, గుజరాత్ లాంటి జట్లతో ఉండడంతో కఠిన పరీక్ష తప్పేలా కనిపించడం లేదు. జట్టులో ఇప్పటికే నలుగురు ఫారెన్ ప్లేయర్లు దూరం కావడం ఆ జట్టుకు కోలుకోలేని దెబ్బ. ఆస్ట్రేలియా యువ సంచలనం జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ తో పాటు స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఈ సీజన్ ఐపీఎల్ కు అందుబాటులో ఉండదని అధికారికంగా తన నిర్ణయాన్ని తెలిపాడు. ఢిల్లీ క్యాపిటల్స్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్న ఫాఫ్ డుప్లెసిస్ ఐపీఎల్ కోసం ఇండియాకు రావట్లేదని తెలిపాడు. డుప్లెసిస్ తో పాటు సహచరుడు డెనోవన్ ఫెరారా మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ఒకే సారి నాలుగు ఫారెన్ ప్లేయర్లను దూరం చేసుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ కష్టాల్లో పడింది. జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, డుప్లెసిస్ దూరం కావడంతో ఇప్పుడు ఢిల్లీ ఆశలన్నీ ఆ స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పై పడింది. రాహుల్ ను ఢిల్లీ జట్టు ఓపెనర్ గా ప్రమోట్ చేయాలనీ భావిస్తోందట. కేఎల్ ఓపెనర్ గా బరిలోకి దిగడం దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఈ సీజన్ లో రాహుల్ ఎక్కువగా నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఒకసారి ఓపెనర్ గా.. రెండు సార్లు మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. గతంలో ఓపెనర్ గా రాహుల్ కు అద్భుతమైన రికార్డ్ ఉంది. దీంతో కేఎల్ ను ప్లే ఆఫ్స్ ముందు కీలక మ్యాచ్ లకు ఓపెనర్ గా పంపించాలని చూస్తోంది. క్రీజ్ లో కుదురుకుంటే రాహుల్ అలవోకగా భారీ ఇన్నింగ్స్ ఆడగలడు. దీంతో ఢిల్లీ ఆశలన్నీ రాహుల్ పైనే పెట్టుకుంది. ఈ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన 11 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్ లు పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తో ఆడనుంది. రీ షెడ్యూల్ లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ తమ తొలి మ్యాచ్ ను ఆదివారం (మే 18) గుజరాత్ టైటాన్స్ తో ఆడనుంది.



కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది

# ఆ సినిమా తమన్నాకి లాభమే కానీ..?

సినిమాల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ తమన్నా లీడ్ రోల్ ఛాన్స్ లు అందుకుంటుంది అంటే ఆమె టాలెంట్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. కెరీర్ లో ఒకప్పుడు స్టార్స్ తో నటించి సత్తా చాటిన తమన్నా కొన్నాళ్లు బాలీవుడ్ లో కూడా సందడి చేసింది. ఐత్ సౌత్ లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ వేరు. అందుకే ఇక్కడే సినిమాలు చేస్తూ వస్తుంది. సీనియర్ హీరోలతో జత కడుతూ అలరిస్తుంది మిల్కీ బ్యూటీ. ఐతే తమన్నా ఈమధ్యనే ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అశోక్ తేజ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు కథ, కథనం, డైరెక్షన్ సూపర్ విజన్ అన్నీ తానై ఉన్నాడు సంపత్ నంది. ఈ సినిమా నిర్మాణంలో కూడా అతను భాగమని తెలిసిందే. ఉన్నంతలో ఓదెల 2 మీద మంచి బజ్ ఏర్పరచడమే కాకుండా అలాంటి సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ ని మెప్పించేలా చేశారు. ఐతే తమన్నా ఈ సినిమాను చేయడం వల్ల ఆమె ప్లస్సే అయినట్టుగా చెప్పొచ్చు. ఓదెల 2 కమర్షియల్ గా కూడా ఓకే అనిపించేసింది. సో తమన్నాతో ఇలాంటి ప్రయోగాలు చేయొచ్చు అనే విధంగా ఓదెల 2 తో ప్రూవ్ అయ్యింది. ఇప్పటివరకు తమన్నా ఇలా సోలోగా సింగిల్ హ్యాండెడ్ గా సినిమా అటెంప్ట్ చేయలేదు. ఈ తరహా కథలను ఒకప్పుడు అనుష్క చేసింది.. ఈమధ్య సమంత కూడా ఇలాంటి ప్రయత్నాలు చేసి మెప్పించింది. సో ఇప్పుడు తమన్నా కూడా డిఫరెంట్ కథలతో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేస్తే ప్రేక్షకులు ఆదరించేలా ఉన్నారు. ఎలాగు కంటెంట్ ఉన్న సినిమాలకు కాస్టింగ్ ఎవరన్నది చూడరు. అక్కడ కొత్త వాళ్లు ఉన్నా ఆడియన్స్ సినిమాను ఎంకరేజ్ చేస్తారు. అదే తమన్నా లాంటి హీరోయిన్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తే తప్పకుండా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు. ఓదెల 2 వల్ల తమన్నాకి చాలా వరకు బెనిఫిటే జరిగింది. నెక్ట్ కూడా ఆమె ఇలాంటి కథలను చేసేందుకు డేర్ చేస్తుందని చెప్పొచ్చు. సో కమర్షియల్ సినిమాలు, స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఇక మీదట తమన్నా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు బెటర్ ఆప్షన్ అవుతుందని చెప్పొచ్చు. ఇది తమన్నాకి మంచి లాభమే చేకూరేలా చేస్తుంది. ఓదెల 2 తర్వాత తమన్నా వేసే నెక్ట్ స్టెప్ ఏంటన్నది ఆమె ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com